# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికం ఎంప్లాయిస్ - బి.ఎస్.ఎన్.ఎల్.
(రిజిష్టర్ నెం. 4906)
ఆంధ్రప్రదేశ్ సర్కిల్ - విజయవాడ

**సర్కిల్ కార్యవర్గ సమావేశములు, తిరుపతి ది: 23.01.2019 నుండి 24.01.2019 వరకు**

## కార్యవర్గ నివేదిక

**డియర్ కామ్రేడ్స్,**

నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్ బి.ఎస్.ఎన్.ఎల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశములకు విచ్చేసిన మన ముఖ్య అతిథి అయిన ఎన్.ఎఫ్.టి.ఇ. ప్రధానకార్యదర్శి కా॥ చండేశ్వర్ సింగ్ గారికి, ఆంధ్రప్రదేశ్ కేంద్ర కార్యవర్గ సభ్యులకు, రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసిన జిల్లా కార్యదర్శులకు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, కో-ఆర్డినేటర్స్‌కు, బ్రాంచి కార్యదర్శులకు క్రియాశీలక సభ్యులకు అందరికి రాష్ట్ర కార్యవర్గం తరుపున స్వాగతం -సుస్వాగతం.

**1) శ్రద్ధాంజలి:-** ఈ సమీక్షా కాలంలో మరణించిన దేశనాయకులకు, కార్మిక నాయకులకు, పౌరులకు, కార్మికులకు అందరికి ముఖ్యముగా మన రాష్ట్ర ఉమ్మడి సర్కిల్ యూనియన్‌కు అధ్యక్షులుగా పనిచేసి ఇటీవల మరణించిన కా॥ ఎం. సీతారామ్ గారికి ఈ కార్యవర్గము శ్రద్ధాంజలి ఘటించుచున్నది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించుచున్నది.

**2. రాష్ట్ర కార్యవర్గ సమావేశములు:-** గత రాష్ట్ర కార్యవర్గ సమావేశములు విజయవాడ నగరంలో ది: 27.04.2018న జరిగినవి రాష్ట్ర నాయకులు, సభ్యులు ఈ సమావేశంలో క్రియాశీలకముగా పాల్గొని విధాన నిర్ణయములలో భాగస్వాములు అయినారు. అప్పటికి సర్కిల్‌లో గల పరిస్థితులన్నింటిని పరిగణలోనికి తీసుకొని పూర్తిగా చర్చించుట జరిగినది. ఆ కార్యవర్గములో తీసుకున్న నిర్ణయమును అనుసరించి తిరుపతి నగరంలో ప్రస్తుత ఈ కార్యవర్గ సమావేశములు ఏర్పాటు చేయుట జరిగినది. దేశములోని మన యూనియన్ వైఖరి రానున్న కాలంలో అనుసరించవలసిన విధానాలు దేశ రాజకీయ సాంఘిక కార్మిక పరిస్థితులన్నింటిని చర్చించి ముందుకు సాగగలరు అని ఆశించుచూ తగు నిర్ణయములు చేయుటలో కార్యవర్గము భాగస్వామ్యం అవ్వవలసినదిగా కోరుచున్నాము.

**3. జాతీయ కార్యవర్గ మరియు సర్కిల్ కార్యదర్శుల సమావేశములు:-** మన సర్కిల్ కార్యవర్గ సమావేశముల అనంతరం జాతీయ కార్యవర్గ సమావేశములు హరిద్వార్‌లో 2018 అక్టోబర్ 24, 25 తేదీలలో జరిగినవి. మన సర్కిల్ నుండి సర్కిల్ కార్యదర్శితో పాటు ఆరుగురు హాజరగుట జరిగినది. మన రాష్ట్రం నుండి కేంద్ర కార్యవర్గ సభ్యులు ఎవరు ఈ సమావేశములకు హాజరు కాలేదు. సర్కిల్ కార్యదర్శుల సమావేశములు న్యూఢిల్లీలో 2018 జూన్ 29, 30 తేదీలలో జరిగినవి. ఈ రెండు సమావేశములలో దేశంలో గల ట్రేడ్ యూనియన్ పరిస్థితులు మన యూనియన్ పాత్ర బి.ఎస్.ఎన్.ఎల్. పరిస్థితులపై లోతైన అధ్యాయనంతో చర్చలు జరుపుట జరిగినది. ఈ విషయములు అన్నియు మనకు గల అందుబాటులోని మీడియాల ద్వారా సర్కిల్ యూనియన్ సభ్యులకు తెలియజేయుట జరిగినది.

**4) ది: 03.12.2018 నుండి నిర్వధిక సమ్మె - చర్చలు -సమ్మె వాయిదా- పరిస్థితులు:-** కేంద్ర ఎ.యు.ఎ.బి. నాయకులు 5 ప్రధాన డిమాండ్స్‌పై డాట్ సెక్రటరీ మరియు సి.ఎం.డి. వారికి 03-12-2018 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్ళుచున్నట్లు నోటీసు ఇచ్చిన విషయం అందరికీ తెలియును. ప్రధానంగా 3వ పి.ఆర్.సి. సాధనకు మనము అనేక రకములైన పోరాటములు చేసి చివరకు నిరవధిక సమ్మెలోకి వెళ్ళవలయును అని నిర్ణయం

చేసినట్లు అందరికి విధితమే ఎ.యు.ఎ.బి. ఆధ్వర్యములో దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతములలోను సమ్మె విజయ వంతమునకు ఊహకు అందని విధంగా ప్రచారం కల్పించి ఏర్పాట్లు చేయుట జరిగినది. తత్ఫలితంగా బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ మరియు డాట్‌లలో విపరీతమైన స్పందన వచ్చినది. తత్ఫలితంగా బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్, డాట్‌లతో డిశంబర్ 2న చర్చలు జరిగినవి. అయినను సంతృప్తికరమైన ఫలితం మన ముందుకు రాలేదు. తరువాత 3వ తేదీన కేంద్రమంత్రివర్యుల సమక్షంలో డాట్, బి.ఎస్.ఎన్.ఎల్. మరియు ఎ.యు.ఎ.బి. మధ్య చర్చలు జరిగినవి. డిమాండ్స్‌పై సానుకూలమైన స్పందన వచ్చుట జరిగినది. తదనంతరం ప్రధాన కార్యదర్శులు అందరూ సమావేశమై లోతుగా ఉన్న పరిస్థితులన్నింటిని అధ్యాయనం చేసి డిమాండ్స్‌పై సానుకూలమైన స్పందన వచ్చుట జరిగినది అని భావించుట జరిగినది. పూర్తి స్థాయిలో డిమాండ్స్ పరిష్కారమగుటకు మరికొంత సమయంను డాట్ మరియు ప్రభుత్వం నకు ఇవ్వవలసియున్నది అని ప్రధానకార్యదర్శులందరు సంయుక్తంగా నిర్ణయించి ప్రస్తుతం నకు సమ్మెను వాయిదా వేయవలయునని నిర్ణయించుట జరిగినది.

**5) 3వ వేతన సవరణ క్యాబినేట్ నోటు అనుమతి:-** 3వ వేతన సవరణకు సంబంధించి క్యాబినేట్ నోటు తయారు చేయుటకు కొంత సమయం అవసరమని మంత్రిగారు చర్చలు సందర్భముగా తెలియజేయుట జరిగెను. ఎందుకనగా 4జి స్పెక్ట్రమ్ మరియు పెన్షన్ కంట్రిబ్యూషన్ బేసిక్ పే పై నిర్ణయము అయిన తరువాత 3వ వేతన సవరణకు సంబంధించిన క్యాబినేట్ నోటు తయారు చేసి క్యాబినేట్ పంపబడును. లేనిచో క్యాబినేట్ నోటు తిరస్కారమునకు గురిఅయ్యే అవకాశములు ఎక్కువగా కలవు అది మిక్కిలి ఇబ్బందికరము. ఎందుకనగా బి.ఎస్.ఎన్.ఎల్. ఆర్థిక వనరుల సమీకరణ, ప్రస్తుతం బి.ఎస్.ఎన్.ఎల్. నెలవారి ఖర్చులకు ఎదుర్కొనుచున్న ఇబ్బందులు ప్రభావితంగా ఉండును. 4జి స్పెక్ట్రమ్ ఎలాట్ అయినచో సర్వీసులలో నాణ్యత పెరిగి తద్వారా కస్టమర్స్ బేస్ ద్వారా ఆదాయం పెరుగుటకు అవకాశం ఉండును. అంతియేకాక బేసిక్ పై పెన్షన్ కంట్రిబ్యూషన్ సమస్య పరిష్కారమైనచో 2007 నుండి సంవత్సరమునకు 2.200 కోట్లు మనము డాట్‌కు కట్టిన అదనపు సొమ్ము తిరిగి వచ్చే అవకాశం ఉండును. పై పరిణామములు అన్నియు 3వ వేతన సవరణకు సంబంధించి క్యాబినేట్ నోటు ఆమోదం పొందుటకు అవకాశములు కలవు. సమ్మెను వాయిదా వేయుటకు ఇదియే ప్రధాన కారణము. మిగతా అంశముల అన్నింటియందు ప్రభుత్వ వైఖరి సానుకూలంగా ఉన్నట్లు తేటతెల్లమైనది.

**6) చర్చల అనంతర పరిణామములు:-** సమ్మె నోటీసును పురస్కరించుకొని మంత్రి గారు మనకు కొన్ని నిర్ధిష్ఠమైన హామీలు ఇచ్చుట జరిగినది. దాని అనుసరించి డిమాండ్స్ పరిష్కార దిశగా డాట్ చర్యలు తీసుకొనుట జరిగినది. దానిలో భాగంగా 4 జి స్పెక్ట్రమ్ ఎలాట్‌మెంట్‌కు మరియు బేసిక్ పే పై పెన్షన్ కంట్రిబ్యూషన్ చెల్లించుటకు రికమండ్ చేసి ఆర్థిక మంత్రిత్వశాఖకు పంపించుట జరిగినది. ఆర్థిక మంత్రిత్వశాఖ కూడా దీనిపై సానుకూలంగా స్పందించి సం॥నకు 2.200 కోట్లు బి.ఎస్.ఎన్.ఎల్. కు రావలసి ఉన్నట్లు అంచనాకు వచ్చుట జరిగినది. తత్ఫలితముగా డాట్‌ను డి.ఓ.ఇ. కొన్ని వివరణలు కోరుట జరిగినది. పెన్షన్ రివిజన్‌ను బి.ఎస్.ఎన్.ఎల్. వేతన సవరణ నుండి డీలింక్ చేయుచూ ప్రతిపాదన పంపుట జరిగినది. ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించుటకు ఒక ఇనిస్టిట్యూషనల్ మెకానిజంను ఏర్పాటు చేయుట జరిగినది. మంత్రిగారితో జరిగిన చర్చల సారాంశము మినిట్స్ ద్వారా బయటకు వచ్చుట జరిగినది.

**7) ప్రస్తుత పరిస్థితి:-** మన డిమాండ్స్ పై పరిస్థితులను సమీక్షంచుటకు ఇనిస్టిట్యూషనల్ మెకానిజంలో భాగంగా ది:10.01.2019న మొదట సమావేశం జరిగినది. ఎ.యు.ఎ.బి. నుండి నలుగురు ప్రతినిధులు హాజరు అగుట జరిగినది. సమావేశ అనంతరం మన ఎ.యు.ఎ.బి. నాయకులు, డాట్ అదనపు కార్యదర్శిని కలిసి మన డిమాండ్స్‌పై పురోగతి చాలా మందకొడిగా ముందుకు సాగుట పరిస్థితిపై తమ అసంతృప్తిని వ్యక్తపరుచుట

జరిగినది. దేశంలో రాజకీయ పరిణామములు కూడా తెలియజేయుట జరిగినది. దేశంలో రాజకీయ పరిణామములు ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని ఎ.యు.ఎ.బి. నాయకులు 16.01.2019 న సమావేశమై ఫిబ్రవరి లోపు సమస్యలు పరిష్కారం కానిచో మరల సమ్మె అనివార్యం అని తెలియజేయుచూ మంత్రిగారికి లేఖ వ్రాయుట జరిగినది. పరిస్థితులు సానుకూలంగా లేనిచో ఫిబ్రవరిలో సమ్మె అనివార్యం అగును అని అందరూ గమనించవలెను. ఏది ఏమైన ఫిబ్రవరిలో జరుగు సర్కిల్ కార్యదర్శుల సమావేశములలో ప్రధాన నిర్ణయములు వెలువడును. వచ్చే వారంలో డాట్ అదనపు కార్యదర్శితో సమావేశం ఉండును. అనంతరం సమ్మె తేదీలు నిర్ణయించబడును.

**8) ది: 2019 సం॥ డైరీలు,క్యాలండర్స్: -** ప్రతి సంవత్సరం వలె 2019 సం॥నకు కూడా డైరీలు సప్లయ్ చేయవలసి ఉన్నది. కాని బి.ఎస్.ఎన్.ఎల్. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేని కారణంగా మరియు అనేకమైన ఆర్థిక ఆంక్షలు నడుమ సర్కిల్స్ ముందుకు సాగుచున్నందున ఆంధ్రా మరియు తెలంగాణా రాష్ట్రములలో డైరీలు సప్లై చేయలేము అని మేనేజ్‌మెంట్ తెలియజేయుట జరిగినది. అయినను మన యూనియన్ డైరీలు స్టాఫ్‌కు తప్పనిసరిగా సప్లయ్ చేయవలెను అని డిమాండ్ చేయుచూ చర్చలు జరుపుట జరిగినది. ప్రస్తుతం ఈ సమస్య చర్చలలో ఉన్నది. క్యాలండర్స్ సర్కిల్ యూనియన్ అన్ని జిల్లా యూనియన్స్‌కు పంపించుట జరిగినది.

**9) 2019 సం॥ము యూనియన్ ఎన్నికలు:-**నాన్ ఎగ్జిక్యూటివ్ యూనియన్స్‌కు గల గుర్తింపు 2019 మే 19 తేదీతో ముగియనున్నది. కనుక మే నెలలో ఎన్నికలు జరగవలసి ఉన్నది. కాని దేశంలో సాధారణ ఎన్నికలు ఏప్రియల్ / మే నెలలలో జరుగుచున్నందున మన యూనియన్ ఎన్నికలు 2 నెలలు వాయిదా పడే అవకాశం కలదు. ప్రస్తుతం అమలులో ఉన్న 2012 న్యూ రికగ్నిషన్ రూల్స్ ప్రకారం ఏదైన యూనియన్‌కు 50% దాటి ఓట్లు వచ్చినట్లు అయితే రెండో యూనియన్‌కు గుర్తింపు వచ్చే అవకాశం లేదు. అందువలన ఇది బి.ఎస్.ఎన్.ఎల్ లో గల యూనియన్స్ మధ్య యూనిటికీ విఘాతం ఏర్పడును అని రెండు ప్రధాన నాన్ ఎగ్జిక్యూటివ్ యూనియన్స్ భావించి ఆ షరతును రిల్యాక్స్ చేయవలసినదిగా మేనేజ్‌మెంట్‌ను కోరుట జరిగినది. దీనికి మిగతా చిన్న చిన్న యూనియన్స్ కూడా అంగీకరించవలసి యుండును. ఏది ఏమైనను ఎన్నికలకు నోటిఫికేషన్స్ ముందు గాని తరువాత గాని చీఫ్ లేబర్ కమీషనర్ సమక్షంలో జరుగు చర్చలలో వచ్చిన ఫలితములను బట్టి ముందుకు సాగవలసి యుండును. ప్రధాన నాన్ ఎగ్జిక్యూటివ్ యూనియన్స్ రెండును కలిసి 81.53% ఉన్నందున ఈ రెండు యూనియన్‌ల అభిప్రాయమే ప్రధానంగా చెల్లుబాటు అగును. అనగా 51% సీలింగ్ తీసివేయుటకు ఎక్కువ అవకాశములు గలవు, అని భావించవలసియుండును.

**10) 2019-20 సం॥నకు ట్రాన్స్‌ఫర్ పాలసీ అమలు:-** ఆలిండియాలో కార్పోరేట్ ఆఫీసు ద్వారా ఒక ట్రాన్స్‌ఫర్ పాలసీ విడుదల చేసి అమలు జరుగుచున్నప్పటికీ గత 10 సం॥ల నుండి ఆంధ్ర మరియు తెలంగాణా రాష్ట్రంలో ఆంధ్ర సర్కిల్ రూపొందించబడిన ట్రాన్స్‌ఫర్ పాలసీ అమలు జరుగుచున్నది. ఫిబ్రవరి 2017 సర్కిల్ కార్యవర్గములో తీసుకున్న నిర్ణయమును అనుసరించి కార్పోరేట్ ఆఫీస్ పాలసీని 2017-18 సం॥నకు అమలు చేయవలసినదిగా మనము డిమాండ్ చేయుట జరిగినది. ఇదే విషయం మనము అనగా సర్కిల్ డెలిగేషన్ సర్కిల్ మేనేజ్‌మెంట్ తో జరిగిన చర్చలలో స్పష్టం చేయుటం జరిగినది. కాని రెండు గుర్తింపు పొందిన యూనియన్స్ మధ్య ఏకాభిప్రాయం లేని కారణంగా సర్కిల్ పాలసీని అమలు చేయుట జరిగినది. తరువాత 2018-19 సం॥నకు సంబంధించి కార్పోరేట్ ఆఫీసు ట్రాన్స్‌ఫర్ పాలసీని అమలు చేయవలసినదిగా కోరుచూ మేనేజ్‌మెంట్‌కు సర్కిల్ యూనియన్ ద్వార లెటర్స్ వ్రాయుచూ చర్చలు జరుపుట కూడ జరిగినది కాని వివిధ కారణముల వలన మరియు కార్పోరేట్ ట్రాన్స్‌ఫర్ పాలసీలో ఉన్న రూరల్, అర్బన్ ఆంక్షల వలన 2018-19 సం॥నకు కూడ సర్కిల్ పాలసీనే అమలు చేయటకు సర్కిల్ మేనేజ్‌మెంట్ నిర్ణయం తీసుకొని ఉత్తర్వులు ఇచ్చుట జరిగినది. దీనిపై సర్కిల్ యూనియన్

వివిధ అభిప్రాయములు జిల్లా కార్యదర్శులు కార్యవర్గ సభ్యుల వివరణలు / సమీక్షలు పరిగణలోనికి తీసుకొని సర్కిల్ కార్యవర్గము ఏర్పాటు చేసి కార్యవర్గ నిర్ణయములను అనుసరించి ముందుకు సాగవలయును అని నిర్ణయించుట జరిగినది. అనగా సర్కిల్ మేనేజ్‌మెంట్ నిర్ణయమును అంగీకరించవలయునో? లేక ఆందోళన పథంలో ముందుకు సాగవలయునో అనేది సర్కిల్ కార్యవర్గ నిర్ణయంపై ఆదారపడి యుండును. అని భావించుట జరిగినది. ది: 27-04-2018న విజయవాడ లో సర్కిల్ కార్యవర్గ సమావేశము ఏర్పాటు చేయుట జరిగినది. దానిలో సుదీర్ఘ చర్చల అనంతరము 14 మంది జిల్లా కార్యదర్శిలలో12 మంది జిల్లా కార్యదర్శిలు సర్కిల్ ట్రాన్స్‌ఫర్ పాలసీని (2 సం॥ల టెన్యూర్) ను కొనసాగించవలసినదిగా వ్రాత పూర్వకముగా కోరియున్నారు. అందువలన సర్కిల్ ట్రాన్స్‌ఫర్ పాలసీని కొనసాగించుట జరిగినది. అంతియేకాక సర్కిల్ కార్యవర్గ నిర్ణయమును అనుసరించి కార్పోరేట్ ఆఫీస్ ట్రాన్స్‌ఫర్ పాలసీలోని రూరల్ టెన్యూర్‌ను 3 సం॥ నుండి 2 సం॥లకు తగ్గించవలసినదిగా డిమాండ్ చేయుచూ ఆల్ ఇండియా యూనియన్‌కు తీర్మానము పంపవలయును అని నిర్ణయించుట జరిగినది. తదనుగుణంగా తీర్మానము ను ఆల్ ఇండియా యూనియన్‌కు పంపుట జరిగినది.

పై విషయములు అన్నియు గమనములోనికి తీసుకొని జిల్లా కార్యదర్శులు 2019-20 సం॥నకు సంబంధించి సర్కిల్ ట్రాన్స్‌ఫర్ పాలసి (2 సం॥ల రూరల్ టెన్యూర్) కావలయునో లేక కార్పోరేట్ ఆఫీస్ ట్రాన్స్‌ఫర్ పాలసీ (3 సం॥ల రూరల్ టెన్యూర్) కావలయునో స్పష్టంగా వారి వారి ఉపన్యాసముల ద్వార మరియు వ్రాత పూర్వకంగా తెలియజేయవలసినదిగా కోరుచున్నాను. మెజారిటీ జిల్లా యూనియన్‌ల అభిప్రాయములు / డిమాండ్స్ ను అనుసరించి సర్కిల్ యూనియన్ ముందుకు సాగును అని తెలియజేయుచున్నాము. అదియే సర్కిల్ యూనియన్ పాలసీగా ఉండును అని తెలియజేయుచున్నాము.

**11) కామ్రేడ్ ఓం ప్రకాష్ గుప్త భవన నిర్మాణం -ఏలూరు:-** కా॥ ఓం ప్రకాష్ గుప్త భవన నిర్మాణం పశ్చిమ గోదావరి జిల్లా లోని ఏలూరు నందు పశ్చిమ గోదావరి జిల్లా యూనియన్ నిర్మించుచున్న విషయం అందరికి తెలిసినదే. ఆ భవన నిర్మాణం నకు ఆల్ ఇండియా యూనియన్ యాభై ఒక్కవేలు గ్రాంట్‌గా ఇచ్చుట జరిగినది. అదే విధంగా సర్కిల్ యూనియన్ నుండి కూడా అంతే మొత్తం గ్రాంట్‌గా ఇవ్వవలయునని జిల్లా కార్యదర్శుల సమావేశము లలో నిర్ణయించుట జరిగినది. కార్మికుల ఆశాజ్యోతి యావత్ కార్మికుల ఆరాధ్య దైవం అయిన ఓపి గుప్త గారి పేరుమీద నిర్మించబడుచున్న 36 లక్షల ప్రాజెక్టు భవనం గనుక జిల్లా యూనియన్స్ అన్నియు వారి వారి శక్తి కొలది పరిస్థితులను సమీక్షించుకొని భవన నిర్మాణమునకు తమ ఆర్థిక సహాయ సహకారములు అందించవలసినదిగా సర్కిల్ యూనియన్ తరుపున కోరుచున్నాము.

**12) ముగింపు:-** ఈ సమీక్ష కాలంలో సర్కిల్ యూనియన్ కార్యవర్గము తమ బాధ్యతలు నిర్వహించుట యందు అన్ని విధముల సహాయ సహకారములు అందించిన జిల్లా కార్యదర్శులకు సర్కిల్ కార్యవర్గ సభ్యులకు, సర్కిల్ కో-ఆరినేటర్స్‌కు, ఆల్ ఇండియా యూనియన్ కార్యవర్గ సభ్యులు అయిన కా॥ టి.వి. రమణమూర్తి గారికి మరియు కా॥ ఎన్.వి. సుబ్రమణేశ్వర్‌రావు గారికి ఆల్ ఇండియా యూనియన్‌కు ముఖ్యముగా మన ప్రధాన కార్యదర్శి కా॥ చండేశ్వర్ సింగ్ గారికి, సహచర కార్మికులకు మరియు మేనేజ్‌మెంట్ లోని అధికారులందరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేయుచున్నాము.

ఇట్లు,

భవదీయుడు,

ధన్యవాదములతో.....

**విజయవాడ**

**తేది: 23.01.2019**

**(సి. హెచ్. చంద్రశేఖరరావు),**

**సర్కిల్ కార్యదర్శి.**

***ఎన్.ఎఫ్.టి.ఇ. -జిందాబాద్ !***

***కార్మికుల ఐక్యత - వర్ధిల్లాలి!***

***బి.ఎస్.ఎన్.ఎల్. - లాంగ్ లివ్!***